సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

మాతా శిశు మరణాల తగ్గించాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, ఫిబ్రవరి 7 : మతా శిశు మరణాలను తగ్గించడాన్ని సవాల్‌గా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఉదయాదిత్య భవన్‌లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆశ వర్కర్లతో శుక్రవారం ఆమె సమీక్ష నిర్వహించి మాట్లాడారు. ఆరోగ్య కేంద్రాల పరిధిలో లక్ష్యంగా పెట్టుకొని పనిచేయాలన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ శ్రీనివాస్, డాక్టర్ మాతృ నాయక్, స్వరూపరాణి పాల్గొన్నారు.

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ మంజుల

విద్యార్థినులు పౌష్టికాహారం తీసుకోవాలి

• ఓబీజీ సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ మంజుల

రామగిరి, ఫిబ్రవరి 7 : విద్యార్థినులు ఎదిగే వయస్సులో పౌష్టికాహారం తీసుకోవాలని, దీంతో శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందుతారని నల్లగొండ ఓబీజీ సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ ఆర్.మంజుల అన్నారు. నల్లగొండలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు పోషకాహారం, హెచ్‌పీవీ, ఐరన్, ప్రోటీన్స్ ఇతర అంశాలపై శుక్రవారం ఆమె అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు దృష్టి లోపంతో పాటు పలు అంశాల్లో పరీక్షలు నిర్వహించి వాక్సినేషన్ చేశారు. ప్రిన్సిపాల్ టి.సుధారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నల్లగొండ ఓబీజీ సొసైటీ ప్రధాన కార్యదర్శిరాజేశ్వరి, డాక్టర్లు శోభారాణి, అరుంధతి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఆలగడప టోల్‌గేట్ ప్రారంభం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 7 : కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి 167పై మండలంలోని ఆలగడప వద్ద ఏర్పాటు చేసిన టోల్‌గేట్‌ను శుక్రవారం నేషనల్ హైవే ఇంజినీర్ తేజారెడ్డి టోల్ సాఫ్ట్‌వేర్‌ను ఇన్‌స్టాల్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌హెచ్ఎంసీఎల్ ఫాస్టాగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో టోల్‌గేట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. స్టేట్ హైవేలా కాకుండా 20కి.మీ పరిధిలోని ప్రాంతాల వారు కమర్షియల్ వాహనాలకు పాస్‌ల కోసం నెలకు రూ.340 చెల్లించాల్సి ఉంటుందన్నారు. నాన్ కమర్షియల్ వాహనాలకు ఉచిత ప్రవేశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్ అశ్వక్, ఇబ్రహీం, ఆరీఫ్, రఫి, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

20 కిలో మీటర్ల లోపు వారికి చార్జీలు సరికాదు : మట్టి మనిషి

అయితే రోడ్డు పూర్తి కాకుండానే టోల్ వసూలు చేయడమేంటని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మట్టి మనిషి వేదిక కన్వీనర్ వేనేపల్లి పాండురంగారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రజలను ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. గతంలో మాదిరిగానే 20కిలో మీటర్ల వరకు లోకల్ వారికి ఉచిత ప్రయాణం కల్పిస్తామని చెప్పి ఇప్పుడు చార్జీలు వేస్తామని ప్రకటించడం సరికాదన్నారు. ప్రజలకు తెలిస్తే ఆగ్రహం వ్యక్తం చేస్తారనే ఆకస్మింగా టోల్‌గేట్‌ను ప్రారంభించారని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి 20కిలో మీటర్ల లోపు వరకు ఉచిత ప్రయాణానికి అనుమతించేలా చూడాలని కోరారు.

'నిబంధనలకు విరుద్ధంగా ప్రాదేశిక విభజన'

పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి 7 : మండలంలో ప్రాదేశిక నియోజవర్గాల విభజన నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని, మునావత్ తండాను పీఏపల్లిలో కలపడం పట్ల అభ్యంతరం తెలుపుతూ మండల వాసులు శుక్రవారం ఎంపీడీఓకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఏపల్లిలో 3,300 ఓట్లుండగా అదనంగా మునావత్ తండాను ఎంపీటీసీ స్థానంలో విలీనం చేయడంతో మండల కేంద్రంలో రిజర్వేషన్లకు అన్యాయం జరుగుతుందన్నారు. అభ్యంతరాలను స్వీకరించకుండా అధికారులు ప్రాదేశిక నియోజవర్గాలను విభజించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోర్ల సైదమ్మ శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మయ్య, ధర్మాపురం శ్రీను, కొండల్, కృష్ణయ్య ఉన్నారు.

ఎంపీడీఓకు వినతి పత్రం అందిస్తున్న పీఏపల్లి గ్రామస్తులు

ప్రభుత్వ భూమిలో సర్వే

నిడమనూరు, ఫిబ్రవరి 7 : మండల పరిధిలోని ఊట్కూరు గ్రామంలోని సర్వే నంబర్ 442లో గల ప్రభుత్వ భూమిని తాసీల్దార్ జంగాల కృష్ణయ్య ఆధ్వర్యంలో శుక్రవారం సర్వే నిర్వహించారు. ఏకీకృత చిన్న తరహా పరిశ్రమల సముదాయం నిర్మాణానికి గాను ప్రభుత్వ భూమిని కేటాయించాలంటూ కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు సిబ్బందితో నల్లగొండ-నాగార్జున సాగర్ హైవేకి కిలో మీటర్ దూరంలో గల ప్రభుత్వ భూమిలో సిబ్బందితో కలిసి సర్వే చేశారు. మొత్తం 15 ఎకరాలకు గాను 5 ఎకరాల భూమి ఆక్రమణకు గురైనట్లు గుర్తించారు. జిల్లా పరిషత్ ఉద్యోగి విజయభాస్కర్, ఆర్ఐసీ కండక్టర్ మేడ రామలింగం ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లు నిర్ధారించినట్లు తాసీల్దార్ తెలిపారు. ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఆర్ఐ దాడి రాజిరెడ్డి, సర్వేయర్ శోభన్ తదితరులున్నారు.

నిడమనూరు : ఊట్కూరు ప్రభుత్వ భూమిలో సర్వే చేస్తున్న తాసీల్దార్ కృష్ణయ్య, సిబ్బంది

భూమి ఆక్రమించకుండా హెచ్చరిక బోర్డు

తిప్పర్తి : మండలంలోని కేశరాజుపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని తాసీల్దార్ స్వప్న సిబ్బందితో కలిసి పరిశీలించారు. గ్రామంలో సర్వే నంబర్ 31లో ఉన్న 11.28ఎకరాల ప్రభుత్వ భూమి ఎలాంటి అక్రమణలకు గురికాకుండా హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఈ సర్వే నంబర్‌లో ఉన్న అసైన్డ్ ల్యాండ్ పట్టాలను రద్దు చేసినట్లు తెలిపారు. ఈ స్థలం ప్రభుత్వ అవసరాలకు వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. ఈ భూమిని ఎవరైనా అక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రసన్న, నరేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

తిప్పర్తి : ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్న తాసీల్దార్ స్వప్న

టీఎస్ఎంఎస్‌టీఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం

రామగిరి, ఫిబ్రవరి 7: తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ టీచర్ ఫెడరేషన్(టీఎస్ఎంఎస్‌టీఎఫ్) నల్లగొండ జిల్లా కమిటీ సమావేశాన్ని శుక్రవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండయ్య, కార్యదర్శి మహేశ్ హాజరై మాట్లాడారు. అనంతరం నల్లగొండ జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జి.విజయేందర్, ప్రధాన కార్యదర్శిగా కె.వెంకటేశ్వర్లు ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

విజయేందర్

వెంకటేశ్వర్లు

స్టడీ మెటీరియల్స్ అందజేత

మునుగోడు, ఫిబ్రవరి 7 : పీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం స్టడీ మెటీరియల్స్ అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారావు, అంజయ్య, రాజేశ్ పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహ భావం పెంపు : ఏఎస్పీ మౌనిక

మాల్, ఫిబ్రవరి 7 : క్రీడలు స్నేహ భావాన్ని పెంచుతాయని ఏఎస్పీ మౌనిక అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ పోటీలను శుక్రవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. పోటీల్లో 22 టీమ్‌లు పాల్గొనగా, ప్రణవ గ్రూప్ చైర్మన్ బూరుగు రవి జెర్సీ, షీల్డులు అందించారు. విజేతలకు సీఐ నవీన్‌కుమార్ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ బి.యాదయ్య, అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మాల్ : చింతపల్లిలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఏఎస్పీ మౌనిక

గుర్రంపోడు : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన కబడ్డీ పోటీల ముగింపు కార్యక్రమంలో కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ్ గౌడ్ పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో గుర్రంపోడు ఎస్ఐ పసుపులేటి మధు, ప్రిన్సిపాల్ జి.రాగిణి, పీఈటీ గుంజ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

తిప్పర్తి : మండల కేంద్రంలో ఎస్సై సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలను శాలిగౌరారం సీఐ కొండల్‌రెడ్డి ప్రారంభించారు.

త్రిపురారం: మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పోటీల్లో హాలియా సీఐ జనార్ధన్‌గౌడ్ హాజరై విజేతలకు బహుమతులు అందించారు. ఎస్ఐ వై.ప్రసాద్, ఎంఈఓ రవినాయక్, హెచ రవి, విష్ణు కుమార్, వెంకన్న, వెంకట్ పాల్గొన్నారు.

మర్రిగూడ : జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్-యువతేజం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో మండల స్థాయి క్రీడా పోటీలను ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎలక్ట్రిక్ బస్సులతో ఆర్టీసీకి నష్టం లేదు : ఆర్ఎం జానిరెడ్డి

నల్లగొండ సిటీ, ఫిబ్రవరి 7 : విద్యుత్ బస్సులతో ఆర్టీసీ సంస్థకు ఎలాంటి నష్టం లేదని రీజినల్ మేనేజర్ జానిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆర్టీసీ ఉద్యోగులకు గేట్ మీటింగ్ ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఎలక్ట్రిక్ బస్సులు వల్ల సంస్థపై ప్రభావం పడుతుందనేది అపోహ మాత్రమే అన్నారు. సంస్థ అభివృద్ధికి ఉద్యోగులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో డీఎం శ్రీనాథ్, సూపర్‌వైజర్లు ఉన్నారు.

ఉద్యోగులతో మాట్లాడుతున్న ఆర్టీసీ ఆర్ఎం జానిరెడ్డి

పాట్టదశకు వచ్చిన పంటలు పరిశీలన

మాడ్గులపల్లి, ఫిబ్రవరి 7: మండలంలోని పూసలపాడు, కన్నెకల్ గ్రామాల్లో వరిపంటను ఏఓ ఎం.శివరామ్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగిలో సాగులో కొన్ని పొలాలు ముందస్తుగానే పొట్టదశకు చేరుకుంటున్నాయనే విషయంపై పరిశీలించినట్లు తెలిపారు. రైతులు యాసంగిలో స్వల్పకాలిక రకాలను ఎంచుకొని 20-25రోజుల్లో నాట్లు వేయాలని సూచించారు. యాసంగిలో వరినారు పోయడానికి నవంబర్ 15నుంచి డిసెంబర్ 20 వరకు అనుకూలమని, సిఫారసు చేసిన సమయం కన్నా ముందుగా నారు పోయడం వల్ల పిలక దశలో చలి తీవ్రత కారణంగా పైరు సరిగా ఎదుగక తల్లికర్ర ముందుగా ఈనే అవకాశం ఉంటుందన్నారు. రైతులు చివరగా దమ్ము చేసినప్పుడు డీఏపీని వేసిన తరువాత యూరియాను వేయక పోవడం వల్ల ఇలా జరిగిందన్నారు. తల్లి కర్ర ముందుగా ఈనడాన్ని గమనిస్తే బూస్టర్ డోస్‌గా ఎకరానికి 30-36కిలోల యూరియాను వేసుకోవాలని, ఒకవేళ రైతులు రెండో దఫా యూరియాను వేస్తే వెంటనే 2, 3 దఫాల్లో యూరియా కలిపి వేసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఏఈఓలు గోపాల్, శిరీష, పార్వతి, రైతులు పాల్గొన్నారు.

పూసలపాడులో పొలాన్ని పరిశీలిస్తున్న ఏఓ శివరామ్‌కుమార్

పౌల్ట్రీ రైతులు అప్రమత్తంగా ఉండాలి : వినయ్‌కుమార్

మాడ్గులపల్లి, ఫిబ్రవరి 7 : ప్రస్తుతం రాష్ట్రంలో కోళ్లకు సోకుతున్న వైరల్ వ్యాధుల వల్ల పెద్ద మొత్తంలో మృత్యువాత పడుతున్నాయని, పౌల్ట్రీ రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ ఆర్.వినయ్‌కుమార్ అన్నారు. మండలంలోని పలు కోళ్ల ఫారాలను శుక్రవారం ఆయన సందర్శించి మాట్లాడారు. ఫామ్‌లో అనారోగ్యంగా ఉన్న కోళ్లను గుర్తించి తగిన చికిత్స అందించాలన్నారు. చనిపోయిన కోళ్ల నుంచి ఆరోగ్యకరమైన కోళ్లకు రోగాలు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చనిపోయిన కోళ్లను కుంటలు, కాల్వల్లో, బహిరంగ ప్రదేశాల్లో ఎట్టి పరిస్థితుల్లో పడేయొద్దన్నారు. కోళ్ల ఫారాల్లో పనిచేసే సిబ్బంది, రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. కోళ్లు మరణిస్తే మండల పశువైద్యాధికారులకు తెలియ జేయాలని సూచించారు.

ఇందుగుల వద్ద కోళ్ల ఫారాన్ని పరిశీలిస్తున్న పశువైద్యాధికారి వినయ్‌కుమార్

లోడింగ్ కల్పించాలని లారీ ఓనర్ల ధర్నా

మాడ్గులపల్లి, ఫిబ్రవరి 7: బయటి లారీలకు కాకుండా అసోసియేషన్‌కు సంబంధించిన లారీలకు లోడింగ్ కల్పించాలని కోరుతూ సుమారు 200 మంది లారీ ఓనర్లు శుక్రవారం మండలంలోని కుక్కడం వద్ద గల లక్ష్మీనరసింహ గోదాం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు లారీ ఓనర్లు మాట్లాడుతూ కుక్కడం గోదాం తమ యూనియన్ పరిధిలో ఉందని కానీ వారు మా లారీలను పెట్టకుండా గత వారం రోజులుగా డైరెక్ట్‌గా బయట లారీలను పెడుతున్నారని, దీంతో తమ జీవనోపాధికి గండి పడుతుందని మండి పడ్డారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు సింగాపురం మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్రి సురేశ్‌రెడ్డి, అనంతుల నాగరాజు, నవీన్‌కుమార్, రాంభద్రారెడ్డి, చాంద్‌పాష, వెంకటేశ్వర్లు, మహబూబ్‌అలీ, శ్రీను, జానయ్య, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

కుక్కడంలో ధర్నా చేస్తున్న లారీ ఓనర్లు

డబుల్ బెడ్రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు స్వాధీన పర్చాలి : సీపీఎం

రామగిరి, ఫిబ్రవరి 7 : లాటరీ ద్వారా ఎంపికైన డబుల్ బెడ్రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు మౌలిక సదుపాయాలు కల్పించి వెంటనే స్వాధీన పర్చాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సయ్యద్ హాశం, జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ సలీం డిమాండ్ చేశారు. నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో శుక్రవారం నిర్వహించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్ల సాధన పోరాట కమిటీ జనరల్ బాడీ సమావేశంలో వారు హాజరై మాట్లాడారు. సమావేశంలో సీపీఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, ఇండ్ల సాధన కమిటీ కన్వీనర్ ఆవుల రవీందర్, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అద్దంకి నరసింహ, మధుసూదన్‌రెడ్డి, గౌసియా బేగం, అన్వర్ బేగం పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సయ్యద్ హాశం

వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి : డాక్టర్ శంకర్

త్రిపురారం, ఫిబ్రవరి 7 : మండల కేంద్రంలోని దుబ్బులో నేడు నిర్వహిస్తున్న మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రమావత్ శంకర్ అన్నారు. ఆశ డే సందర్భంగా శుక్రవారం సమావేశం నిర్వహించి నట్టల నివారణపై అవగాహన కల్పించారు. హెల్త్ క్యాంప్‌లో టీబీ, హెచ్ఐవీ, బీపీ, షుగర్, థైరాయిడ్ పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి టీబీ కంట్రోల్ జిల్లా అధికారి కల్యాణ్ చక్రవర్తి హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ తావునాయక్, సూపర్‌వైజర్లు కమలమ్మ, గోపాల్‌రెడ్డి, ఎంహెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

సంతోశ్ మృతి బాధాకరం : దస్రూనాయక్

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 7 : మండలంలోని దేవరోనితండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఇస్లావత్ సంతోశ్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ అన్నారు. దేవరోనితండాలో శుక్రవారం ఆయన సంతోశ్ మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అయన వెంట ఎంఈఓ నాగేశ్వర్‌రావు, మాజీ సర్పంచులు గుండబోయిన లింగం యాదవ్, రమావత్ రమేశ్ నాయక్, యువజన అధ్యక్షుడు రమావత్ తులసీరాం నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు గోవింద్ నాయక్, పంగ లాలయ్య, ఎండీ జహంగీర్ పాల్గొన్నారు.

రమాబాయి అంబేద్కర్‌కు నివాళి

మునుగోడు, ఫిబ్రవరి 7 : మాతా రమాబాయి అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పెరుమాళ్ల ప్రమోద్‌కుమార్, రెడ్డిమళ్ల యాదగిరి, జంగిలి నాగరాజు, ముచ్చపోతుల శ్రీకాంత్, నిరుడు సైదులు, బొల్లు సైదులు, పెరుమాళ్ల ప్రణయ్ కుమార్, బెల్లపు బాలశివరాజ్, రెడ్డిమళ్ల వెంకట్, బసనగర్ర రాము పాల్గొన్నారు.

మాలల జనాభా లెక్కలన్నీ తప్పే : చంద్రమౌళి

దేవరకొండరూరల్, ఫిబ్రవరి 7: మాలల జనాభాలో అన్ని తప్పుడు లెక్కలేనని మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు బోయిని చంద్రమౌళి అన్నారు. ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ ఇచ్చిన రిపోర్టుకు నిరసనగా నియోజకవర్గ మాల మహానాడు నాయకులు, శుక్రవారం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ ఇటీవల అసెంబ్లీలో ఆమోదించిన ఎస్సీ వర్గీకరణ అంశం పూర్తిగా అశాస్త్రీయమైందన్నారు. కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడిన మాలలను ముఖ్య మంత్రి మోసం చేశారని ఆరోపించారు. రానున్న రోజుల్లో మాలలకు జరుగుతున్న అన్యాయంపై గడప గడపకు వెళ్లి పోరాట చైతన్యాన్ని నింపుతామన్నారు. నాయకులు రాజారావు, చెన్నయ్య, పర్వతాలు, మల్లేశ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్య

మిర్యాలగూడ, ఫిబ్రవరి 7 : మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో శుక్రవారం ఓ యువతి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. రూరల్ ఎస్ఐ-2 వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలు.. కొత్తగూడెం గ్రామానికి చెందిన పల్లా సైదులుకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె వాణి(19) ఇంట్లో ఎవరూ లేని సమయంలో బాత్‌రూమ్‌లో చీరెతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆమె ఆత్మహత్యకు గ్రామానికి చెందిన మద్దెల సతీశ్ వేధింపులే కారణమని తల్లిదండ్రులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

వేములపల్లి, ఫిబ్రవరి 7 : మండలంలోని రావులపెంట సమీపంలో గల సాగర్ ఎడమ కాల్వలో దూకి ఓ వ్యక్తి శుక్రవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. సూర్యాపేట జిల్లా నాగులపాడుకు చెందిన ఉగ్గ శ్రీను కుటుంబ కలహాలతో రావులపెంట సమీపంలో గల కాల్వలో దూకగా స్థానికులు గమనించి కాపాడి బయటకు తీసుకొచ్చారు. కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారం అందించడంతో వ్యక్తిని తీసుకెళ్లారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మిర్యాలగూడటౌన్, ఫిబ్రవరి 7 : పట్టణంలోని జ్యోతిరావుపూలే(బీసీ) భవన్‌లో నియోజకవర్గ పద్మశాలి సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. పిల్లలమర్రి రవికుమార్, గౌరవాధ్యక్షుడు తిరందాసు వేణుగోపాల్, కన్వీనర్ పున్నరాములు, చెరుపల్లి పట్టాభిరామయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టిప్రోలు భిక్షం, బీసీ పద్మశాలి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

చిట్యాల : డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో గంజాయి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా రూపొందించిన సే నో టు డ్రగ్స్ అనే క్యాలెండర్‌ను ఆ సంఘం నాయకులు శుక్రవారం చిట్యాలలో ఆవిష్కరించారు. డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వడ్డగాని మహేశ్, పట్టణ అధ్యక్షుడు అవిశెట్టి శంకరయ్య, నాయకులు జిట్ట సురేశ్, జిట్ట దినేశ్, వెంకన్న పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ విగ్రహ ప్రతిష్ఠకు ఆర్థిక సాయం

చందంపేట(దేవరకొండ), ఫిబ్రవరి 7 : హైదరాబాద్ పరిధిలోని ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ పరిధిలోని ఆదర్శనగర్ కాలనీలో ప్రతిష్ఠించబోయే సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠకు ఆ కమిటీ సభ్యుడు, నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు నేనావత్ కిషన్‌నాయక్ రూ. 50వేలు ఆర్థికసాయం చేశారు. సంబంధిత చెక్కును శుక్రవారం కమిటీ సభ్యులకు అందించారు. వడ్త్యా భీంలాల్‌నాయక్, రఘు, మోతీలాల్, రమేశ్ ఉన్నారు.

హెచ్ఐవీ చట్టాలపై అవగాహన

నల్లగొండ, ఫిబ్రవరి 7 : సంపూర్ణ సురక్ష ఆధ్వర్యంలో హెచ్ఐవీ చట్టాలపై శుక్రవారం నల్లగొండలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ పట్టణంలోని జనరల్ దవాఖానలో అవగాహన కల్పించారు. మెడికల్ ఆఫీసర్ అబ్దుల్ జమీర్ సుఖ వ్యాధుల పట్ల వివరించారు.

భక్తిశ్రద్ధలతో అగ్ని గుండాలు

• చెర్వుగట్టు బ్రహోత్సవాల్లో నేడు పుష్పోత్సవం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 7 : మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి ఆలయ కల్యాణ మండపం ఎదుట శుక్రవారం తెల్లవారుజామున అగ్ని గుండాల మహోత్సవం భక్తి శ్రద్ధలతో సాగింది. భక్తులు పెద్దసంఖ్యలో అగ్ని గుండాల నుంచి నడిచేందుకు పోటీ పడ్డారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భద్రత కల్పించారు. పంటలు బాగా పండి, కాలం సమృద్ధిగా కావాలని రైతులు తీసుకొచ్చిన పత్తి, కందులు, మినుములు ఇతర ధాన్యాలను అగ్ని గుండంలో వేసి వేడుకున్నారు. పర్వత వాహనంపై కొలువుదీరిన పార్వతి రామలింగేశ్వరులను అగ్ని గుండాల వద్దకు తీసుకొచ్చి ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వరశర్మ ప్రత్యేక హారతిని అందించారు. అగ్ని దేవుడికి అవాహనం చేసి నిప్పుల గుండం వెలిగించారు. అనంతరం నిప్పులపై నుంచి ప్రధాన అర్చకుడితో పాటు భక్తులు నడిచారు. ఆలయ ఇన్‌చార్జి ఈఓ నవీన్, ఇతర సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు. అగ్ని గుండాల హుండీ ఆదాయం రూ. 1,03,350 వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

అగ్నిగుండాలు తొక్కుతున్న ప్రధానార్చకులు, భక్తులు

నేడు పుష్పోత్సవం

బ్రహోత్సవాల్లో భాగంగా నేడు స్వామి వారి ఏకాంత సేవ, పుష్పోత్సవం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఈఓ తెలిపారు.

కులగణన రిపోర్టును వ్యతిరేకిస్తూ అంబేద్కర్‌కు వినతి

మిర్యాలగూడ/మిర్యాలగూడ టౌన్, ఫిబ్రవరి 7 : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన సమగ్ర కులగణన రిపోర్టును వ్యతిరేకిస్తున్నామని, దాన్ని మరోసారి సమీక్షించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. కులగణన రిపోర్టును వ్యతిరేకిస్తూ శుక్రవారం పట్టణంలో గల అంబేద్కర్ విగ్రహానికి ఆయన వినతిపత్రం అందించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణన పేరుతో మోసం చేసిందని, సర్వే సమగ్రంగా, సంపూర్ణంగా, శాస్త్రీయంగా ఎక్కడా జరుగలేదని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం 42శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో ప్రకటించి ఇప్పుడేమో కాకమ్మ కథలు చెబుతూ పార్టీ పరంగా 42శాతం రిజర్వేషన్లు మేము ఇస్తామని సీఎం రేవంత్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, దొనేటి శేఖర్, నక్క నాగరాజు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న లింగంగౌడ్

వరకట్నం కోసం వేధిస్తున్నాడని సీఐ భార్య ఆవేదన

శాలిగౌరారం, జనవరి 7 : అదనపు వరకట్నం తేవాలని వేధించడంతో పాటు, పుట్టిన పిల్లలను దూరం చేయాలని చూస్తున